భగత్‌సింగ్ త్యాగం యువతకు ఆదర్శం

స్టేషన్‌ఘన్‌పూర్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్/ బచ్చన్నపేట, మార్చి 23 : స్టేషన్‌ఘన్‌పూర్‌లోని మోడల్‌కాలనీ, సీపీఎం కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి సభలను నిర్వహించారు. మోడల్ కాలనీ అధ్యక్షుడు అక్కనపల్లి అంజయ్య, సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేశ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ తన జీవితాన్నే త్యాగం చేశారన్నారు. నేటి యువత చరిత్రను అధ్యయనం చేసి ఆదర్శ భావాలతో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుందర్‌సింగ్, హీరాసింగ్, లక్ష్మణ్, యాకుబ్‌పాషా, శ్రీనివాస్, రాకేశ్, ఏదునూరి రమేశ్, రాజయ్య, కౌశిక్, సీపీఎం నాయకులు తొడెంగల ఐలయ్య, మంద మహేందర్, కర్ణాకర్, మంద మహేశ్, టీ నరేశ్, హరీశ్, జీడి కమలాకర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బచ్చన్నపేట మండల కేంద్రంలో భగత్‌సింగ్ వర్ధంతిని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ నేతృత్వంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి ఎదురు నిలిచి పోరాడిన వీరుడు భగత్‌సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశోక్, మమత, శిరీష, లక్ష్మి, సాయిబాబా, స్వామి, లతకుమారి, కృష్ణయ్య, రాములు, బుచ్చమ్మ, హైమ పాల్గొన్నారు.

అమరుడు భగత్‌సింగ్‌కు ఘన నివాళి

జనగామ చౌరస్తా : జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్ చమన్ వద్ద ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. భగత్‌సింగ్ విగ్రహంతో పాటు రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు స్థానికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాండు, నాయకులు మణి, భీమ్‌రాజ్, వాసు, నాగరాజు, ఆంజనేయులు, వెంకట్, బాబా, రవి, చిదంబరం, భరత్ పాల్గొన్నారు.

బాణాపురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలి

జనగామ చౌరస్తా, మార్చి 23 : జనగామ పట్టణంలోని బాణాపురం వద్ద కొత్తగా నిర్మిస్తున్న హైవే బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 58 రోజులకు చేరాయి. ఆదివారం దీక్షలను ఐద్వా పట్టణ నాయకురాలు మబ్బు రేణుక ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ బాణాపురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయకుంటే ఈ ప్రాంత ప్రజలతో పాటు ఆ మార్గంలో ఇతర గ్రామాలకు వెళ్లే వారు రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా స్పందించి అక్కడ అండర్ పాస్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు యాదగిరిగుట్ట పర్యటనకు వచ్చిన భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూడిద గోపి, జోగు ప్రకాశ్, విజేందర్, కనకాచారి, పోశెట్టి, కల్యాణి, అంజమ్మ, రజియా, కవిత, సరిత, కోటయ్య, ఎల్లయ్య, నర్సయ్య, లావణ్య పాల్గొన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

పాలకుర్తి, మార్చి 23: మండలంలోని బమ్మెరలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మేకల లింగారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. బమ్మెర శివారులో ఓర్సు ప్రవీణ్, వరికొప్పుల శ్రీకాంత్, ఓర్సు రాజు, సాగర్, గుటుపర్తి ఐలయ్య పేకాట ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.3,200 నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ రాజుకుమార్, రమేశ్, సురేశ్, మారయ్య పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

దేవరుప్పుల, మార్చి 23: మండలంలోని మాధాపురం చెరువు కట్టపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌడూరుకు చెందిన దొంతూరు ప్రవీణ్‌కుమార్‌తో పాటు శివకుమార్ బైక్‌పై కడవెండి రెవెన్యూ శివారులోని వానకొండయ్య జాతరకు వెళ్లి వస్తున్నారు. ఈ క్రమంలో మాధాపురం చెరువు కట్టపై ఎదురుగా వస్తున్న ఇటుక ట్రాక్టర్ ఢీకొనడంతో దొంతూరు ప్రవీన్‌కుమార్, శివకుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులకు చికిత్సకోసం జనగామలోని దవాఖానకు తరలించారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- నియోజకవర్గంలోని పేదలకు సాయం చేయడమే ధ్యేయం
- ఇఫ్తార్ విందులో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, మార్చి 23 (నమస్తే తెలంగాణ) : ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం జనగామలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే పల్లా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ హిందూ, ముస్లిం తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా ఉండాలన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో మెలగాలన్నారు. 'సాయం చేయడం అనేది నా బాధ్యత.. నా దగ్గరికి వచ్చిన పేదవారికి బరాబర్‌గా సాయం చేస్తా' అని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ముస్లింలకు అమలైన పథకాలను ఈ ప్రభుత్వంలోనూ కొట్లాడి తీసుకొస్తానన్నారు. పేదలకు ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదేనన్నారు. జనగామలో ముస్లింలు ఎంత మంది ఉంటే అందరికీ ఇండ్లతోపాటు కాలనీల్లో రహదారుల నిర్మాణం చేయిస్తానన్నారు. ఇప్పటికే నీలిమ హాస్పిటల్‌లో ఆధార్‌కార్డు తీసుకోని వెళ్తే చాలు.. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఉచితంగా వైద్యం చేయిస్తున్నామని పల్లా రాజేశ్వర్‌రెడ్డి వివరించారు. రంజాన్ పండుగ పవిత్రతకు, త్యాగానికి చిహ్నమని, అందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

రెసిడెన్షియల్ స్కూళ్ల మూసివేతకు కుట్ర..

కేసీఆర్ ప్రభుత్వంలో షాదీముబారక్ పథకంలో సాయం అందించడంతోపాటు రాష్ట్రంలో 203 రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తే వాటిని మూసివేయాలని కాంగ్రెస్ సర్కారు కుట్ర చేస్తున్నదని ఎమ్మెల్యే పల్లా వివరించారు. షాదీముబారక్‌లో లబ్ధిదారులకు రూ.లక్షతోపాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో విదేశాల్లో చదువుతున్న మైనార్టీ విద్యార్థులకు మొదటి దఫా ఫీజు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు రెండో విడుత ఇవ్వడంలేదని తెలిపారు. స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఇవ్వడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో మైనార్టీ శాఖకు మంత్రి లేరని ఎద్దేవా చేశారు. ముస్లింలకు సంబంధించిన అన్ని పథకాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే పల్లాను కలిసిన ముదిరాజ్ మహాసభ నాయకులు

జనగామ చౌరస్తా, మార్చి 23 : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదివారం ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు నీల రాజు మాట్లాడుతూ ముదిరాజ్‌ల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో 'అభయహస్తం'లో ముదిరాజ్/ముత్తరాసి/తెనుగోళ్లను బీసీ 'డీ' నుంచి బీసీ 'ఏ'లోకి మారుస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌ను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, కానీ కేవలం రూ.50 కోట్లు మాత్రమే నిధులు కేటాయించడం సరైంది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు డాక్టర్ మాచర్ల భిక్షపతి, కట్ల సదానందం, మామిండ్ల అంజయ్య పాల్గొన్నారు.

పలుచోట్ల పూర్వ విద్యార్థుల ఆపూర్వ సమ్మేళనం

- గురువులకు ఘన సన్మానం
- పాఠశాలల అభివృద్ధికి విరాళాలు

చిన్నపెండ్యాలలో పూర్వవిద్యార్థులతో ఉపాధ్యాయులు



కొన్నెలో పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిల్పూరు, మార్చి 23 : మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990-91లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు పాపిరెడ్డి, వెంగళ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జయసాగర్, ప్రస్తుత పాఠశాల హెచ్ ఎం సంపత్‌కుమార్‌ను సత్కరించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు రూ.లక్ష విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దోమ రవీందర్‌రెడ్డి, ఇల్లందుల సుదర్శన్, బత్తుల ప్రభాకర్, తాళ్లపల్లి హరిప్రసాద్, శాగ యాకయ్య, వేమునూరి రవి, కట్టమల్లు, నాగచంద్రు, చిర్ర రాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని కొన్నె గ్రామంలో ఆదివారం పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 1993-94లో పదో తరగతి చదివిన వీరంతా ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు, తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. నాడు పాఠాలు చెప్పిన గురువులను సత్కరించి వారికి పాదాభివందనాలు చేశారు. ప్రతిఏటా సామాజిక సేవతో ముందుకెళ్లాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సిద్దిరాములు, ప్రభాకర్, బాలకిషన్, ఏకనాథంతో పాటు పూర్వ విద్యార్థులు నాచగోని సిద్ధులు, కొమురెల్లి శ్రీనివాస్, కొప్పురపు సిద్ధారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు యాదవ్

జనగామ చౌరస్తా, మార్చి 23 : అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జీ రాంబాబు యాదవ్, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ కమ్యూనిటీ హాల్లో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ 61 ఏళ్లు పైబడిన అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ గతేడాది జూలై 1వ తేదీ నుంచి రిటైర్డ్ అయినా ఎలాంటి బెనిఫిట్స్ పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐసీడీఎస్ ప్రారంభమైనప్పటి నుంచి తక్కువ చదువుతో ఉద్యోగంలో చేరిన వారిని పోషణ్ ట్రాకర్, ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లల్లో వారి సర్వీస్ ఆన్‌లైన్ చేయాలని ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ఇటీవల ప్రిన్సిపల్ సెక్రెటరీని కూడా కలిసి వినతిపత్రం సమర్పించినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం అరుణ, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రజిత, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు నర్సింగం, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు ఎం రేణుక, అధ్యక్షురాలు కే ఎల్లమ్మ, కోశాధికారి ఆర్ ఉమారాణి, నాయకులు ఎస్ రజిత, అనిత, ధనలక్ష్మి, శ్రీలత, నిర్మల, రాణి, కళావతి, పుష్ప, రజిత, గౌసి యా, పద్మ, విజయ, కోటేశ్వరి పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలను సర్కారు నెరవేర్చాలి

జనగామ చౌరస్తా, మార్చి 23 : కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఉమాపతి భవన్‌లో టీపీటీఎఫ్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు బకాయి పడిన నాలుగు డీఏలతో పాటు జూలై 2023 నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీని వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలను చెల్లించాలని కోరారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్ రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంకుషావలి, రాష్ట్ర కౌన్సిలర్ కుర్రెముల యాదగిరి, జిల్లా పూర్వ అధ్యక్షుడు బీ లక్ష్మయ్య, వజ్రయ్య, రాజారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకన్న, లక్ష్మణ్ జీ, ప్రభాకర్, రాజేందర్, శారద, కవిత పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సొడ రమేశ్

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఎండిన పంటలు

కొడకండ్ల, మార్చి 23 : గోదావరి నదిలో నీళ్లున్నా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే సాగునీరందక ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సొడ రమేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ సర్కారు నెరవేర్చడం లేదని విమర్శించారు. దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా చెన్నూరులోని రిజర్వాయర్ పూర్తి చేయకపోవడంతో వేలాది ఎకరాలు బీడుగా మారుతున్నాయని తెలిపారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే జమిలి ఎన్నికలతోనే సాధ్యమని రమేశ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి, జమిలి ఎన్నికల జిల్లా కన్వీనర్ లక్ష్మీనర్సయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న, నాయకులు రాయరాపు కనయ్య, మంజుల శ్రీనివాస్, ధరావత్ శ్రీనివాస్‌నాయక్, వనితానాయక్ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కడియం

స్టేషన్‌ఘన్‌పూర్‌లో లబ్ధిదారులతో ఎమ్మెల్యే శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్, మార్చి 23 : ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో కల్యాణలక్ష్మి పథకంలో 17 మందికి, సీఎంఆర్ఎఫ్‌లో 57 మందికి చెక్కులను అందించారు. మరోవైపు జఫర్‌గఢ్‌లోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో 25 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్‌లో 66 మంది లబ్ధిదారులకు రూ.23 లక్షల విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకంలో మిగిలిన పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, నాయకులు పోగుల సారంగపాణి, బూర్ల శంకర్, కొంతం శ్రీనివాస్, గుర్రం పాతికుమార్, కోటి పాల్గొన్నారు. జఫర్‌గఢ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తహసీల్దార్ కనకయ్య, డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌బాబు, ఎంపీడీవో సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత, సోదర భావానికి నిదర్శనం రంజాన్ : కలెక్టర్

జనగామ చౌరస్తా, మార్చి 23 : ఐక్యత, సోదర భావానికి ప్రతీక రంజాన్ మాసం అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గిర్నిగడ్డ ఏక్ మినార్ చౌరస్తా వద్ద ముస్లిం డెవెలప్‌మెంట్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ జమాల్ షరీఫ్‌తో పాటు సౌదీ అరేబియాలో ఉన్న అతడి కుమారులు రజా అహ్సన్, రఫీ మతీన్, అబ్దుల్ మన్నన్ రజీల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా మసీద్‌లో 'మగ్రిబ్ నమాజ్' చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భిన్న సంస్కృతి, సంప్రదాయాలకు భారతదేశం నిలయమని తెలిపారు. ఒకరిపట్ల మరొకరికి ప్రేమ, సోదరభావం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ హఫీజ్ ఖాస్మి, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, బాబు, వెంకట్, మౌలానా అన్సర్, ఫసి ఉల్ ఇస్లాం, సతీశ్, అన్వర్, సమద్, ఖాజా ముజ్తాహిదుద్దీన్, అంకుషావలి, అష్జల్, తాహ్సిన్, జాకీ, ఇర్షాద్, అఫ్సర్, బాబా, నహీద్, గాలిబ్, సలీం, రహీమ్, రమీశ్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి

పాదయాత్ర చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నీహెచ్ రాజారెడ్డి

జఫర్‌గఢ్, మార్చి 23 : దేవాదుల ఎత్తిపోతల పథకంతోపాటు వరద కాలువ పనులను త్వరగా పూర్తి చేసి బీడు భూములకు సాగునీరందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే నీహెచ్ రాజారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరుతూ ఆదివారం మండలంలోని ముగ్దుతండా నుంచి సీపీఐ చేపట్టిన పాదయాత్రను ఆయన ప్రారంభించారు. రాజారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు దేవాదుల మూడో దశను, వరద కాలువ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉప్పుగల్లు రిజర్వాయర్ నుంచి 7,500 ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉన్నా సర్కారు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. ఇక్కడి నుంచి పాలకుర్తికి వెళ్లే కాల్వ పనులు సత్తరమే పూర్తి చేయాలని కోరారు. గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆయన వివరించారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జు వారి.రమేశ్, నాయకులు అది సాయన్న, ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు యాకూబ్ పాషా, పెండ్యాల సమ్మయ్య, గట్టుమల్లు, కూరపాటి చంద్రమౌళి, అన్నెపు అజయ్, మంద బుచ్చయ్య, కుక్కల శోభ, జువారి భద్రమ్మ, అరుణ, కలకోట ప్రభాకర్, విష్ణు, గడ్డి పెద్ద రాజు, ఎర్రం సతీశ్, మోడెం శంకర్ పాల్గొన్నారు

వీఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులివ్వాలి

ఎమ్మెల్యే పల్లాకు వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నాయకులు

జనగామ చౌరస్తా, మార్చి 23 : ఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని వీఆర్ఏ జేఏసీ నాయకులు అన్నారు. దీనిపై ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదివారం నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. జేఏసీ జిల్లా అధ్యక్షుడు చింత శివకుమార్, కన్వీనర్ వంగూరు రాములు మాట్లాడుతూ 61 ఏళ్లు పైబడిన వీఆర్ఏ వారసులకు వారి స్థానంలో ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏ జేఏసీ నాయకులతో చర్చించి జీవో నంబర్ 81, 85 విడుదల చేసిందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20,555 మంది వీఆర్ఏల్లో డిగ్రీ అర్హత కలిగిన వారిని జూనియర్ అసిస్టెంట్స్‌గా, ఇంటర్ అర్హత ఉన్న వారిని రికార్డ్ అసిస్టెంట్స్‌గా, పదో తరగతి అర్హత కలిగిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్‌గా 16,758 మంది వీఆర్ఏలను గత ప్రభుత్వం రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్య, వైద్య శాఖల్లో సర్దుబాటు చేసిందన్నారు. మిగతా 3,797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని తెలిపారు.

ఆర్యవైశ్యం సంఘం మండల కార్యవర్గంతో కాల్వ సుజాత

ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో ముందుకెళ్లాలి

రఘునాథపల్లి, మార్చి 23: ఆర్యవైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మండల కార్యవర్గంతో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సుజాత మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సంఘటితంగా ఉండి హక్కుల సాధనకు కలిసిరావాలని కోరారు. అనంతరం మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీనివాస్, కోశాధికారి పోకల హరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ మెంబర్ పోకల శివకుమార్, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదాయకం

దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సేవెల్లి సంపత్, నర్సింహ

బచ్చన్నపేట, మార్చి 23 : తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం అందరికీ స్ఫూర్తిదాయకమని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సేవెల్లి సంపత్ అన్నారు. ఆదివారం మండలంలోని కొన్నె గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని జిల్లా నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ పెత్తందార్లకు వ్యతిరేకంగా పేదల అభ్యున్నతి కోసం దొడ్డి కొమురయ్య నాడు ప్రజలను చైతన్యపర్చారని తెలిపారు. కురుమలంతా ఐక్యంగా నిలిచి ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగాలన్నారు. కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె నర్సింహ మాట్లాడుతూ కొన్నె గ్రామంలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని అవిష్కరించుకోవడం అనందంగా ఉందన్నారు. సంఘం మండల అధ్యక్షుడు జూకంటి కిష్టయ్య, నాయకులు సేవెల్లి మధు, జాయ మల్లేశం, చౌదరిపల్లి శేఖర్, బండ